నేటి దినపత్రిక

సూర్య

గురువారం
8 ఫిబ్రవరి
2024
పేజీలు 8

పల్నాడు జిల్లా




నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

# ప్రధాన పార్టీలలో కొనసాగుతున్న అంతర్యుద్ధం..!!

- వైసిపిలో అసెంబ్లీ సీటు విషయంలో అంతుపట్టని వైరుధ్యం
- పార్టీ బేస్‌గా పనిచేసే కి లేని ప్రాధాన్యత
- చరిస్మా తగ్గుతుండటంతో మారుతోన్న వైఖరి
- పబ్బం గడుకునే కోటరీకే విలువ ఎక్కువతో కేడర్ దూరం
- పనితీరుపై నియోజకవర్గాలలో ఎప్పటికప్పుడు సర్వేలు
- కొత్త వారి చేరికలతో నేతలలో నెలకొంటోన్న సీటు గుబులు

గెలవాలంటే ప్రత్యర్థుల బలం కంటే బలహీనతలను పరిగణలోకి తీసుకున్న నేతలే విజయం సాధించవచ్చన్న నానుడి. ఈనేపథ్యంలో ప్రత్యర్థుల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించి అందుకు అనుగుణంగా వ్యూహాత్మక చర్యలు తీసుకుంటారు. ఇందులో ప్రత్యర్థులు పార్టీలోని నేతలే కాకుండా స్వపక్షంలోని నేతల కదలికలను పరిగణలోకి తీసుకుంటున్నారు. కాగా, టిక్కెట్ కోసం స్వపార్టీలో జరుగతోన్న అతర్యుద్ధంతో నేతలు తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంటోంది.ఇదిఇలావుండగా, ప్రత్యర్థుల వ్యూహాలకు ప్రతివ్యూహాలు రచిస్తూ ముందుకు సాగే ప్రధాన పార్టీల నేతలు తనపై అసంతృప్తి ఉన్న నేతలపై కోవర్టు ముద్ర వేస్తున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. గతంలో ప్రత్యర్థులపై వేసే పార్టీల నేతలు నేడు స్వంత వారినే నమ్మలేని పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఈక్రమంలో తనపై అసంతృప్తులు వెళ్ళగక్కే నేతపై కోవర్టు ముద్ర వేయడమేకాకుండా వారిని పార్టీ నుంచి వెళ్ళగొట్టే వరకు నిద్రపోవడం లేదన్న వాదన విన్పిస్తుంది. 2024 ఎన్నికలను పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసకుంటున్న నేపథ్యంలో ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకుంటున్న నాయకులు గ్రామ స్థాయి నుంచే అన్నీ అంశాలలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటికే తనకు సంబంధించిన వారికి అనేక సదుపాయాలు మిగతా 3వ పేజీలో

## గురజాల టిడిపి అభ్యర్థిగా యరపతినేని



3వ పేజీలో

## రాజకీయ కార్యాచరణ పై.. ఎమ్మెల్సీ జంగా ఆత్మీయ సమావేశం

- ఆత్మీయ సమావేశం అంటే పార్టీ మారటం కాదు
- నేడు పిడుగురాళ్లలో ఆత్మీయ సమావేశం.
- ఎమ్మెల్సీ జంగా ఆత్మీయ సమావేశంతో వైసీపీ లోకలకలం
- పాత మిత్రుల కలయిక కోసమే ఈ సమావేశం



**దాచేపల్లి, మేజర్ న్యూస్:** గురజాల నియోజకవర్గం లో చలికాలంలో కూడా ఎన్నికల హీట్ రాజు కుంటుంది. నియోజకవర్గంలో ఆసరా పలు కార్యక్రమాలతో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి గ్రామాల్లో పర్యటిస్తుండగా , ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి గురజాల టికెట్ నాకు ఇవ్వాలని అధిష్టానం మీద ఒత్తిడి మిగతా 3వ పేజీలో




# ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల వసూల్

- ఫీజులు పెండింగ్ ఉన్నాయని ఎఫ్ఏ 3 పరీక్షలు రాయనివ్వమంటూ బెదిరింపులు
- విద్యార్థులను క్లాస్ రూమ్ బయట నిలబెడుతున్న వైనం
- ఉపాధ్యాయుల శ్రమదోపిడీ
- విద్యాహక్కు చట్టం అమలు కావట్లేదు

ఎవరిష్టం వచ్చినట్టు వాళ్ళు ప్రవర్తించటానికి ఇది అరణ్యం కాదు. ఆటవిక సమాజం అంతకంటే కాదు. ఇది ఆధునిక సమాజం. ఏ పని చేయాలన్నా భారత రాజ్యాంగంలో పక్కా ప్రణాళిక ఉంది. నియమ నిబంధనలు ఉన్నాయి. ప్రవేట్ విద్యాసంస్థలు సేవాభావంతో విద్యను అందిస్తామని అనుమతులు తీసుకుని, ఇష్టం వచ్చినట్లు ఫీజులు నిర్ణయించుకొని బలవంతపు వసూళ్లు చేస్తుంటే అధికారులు కళ్ళుండి గుడ్డివాళ్లుగా మారారు.

నరసరావుపేట మేజర్ న్యూస్

ప్రైవేటు విద్యాసంస్థలు విద్యను అమ్ముకుంటున్నాయి. సామాన్య ప్రజలు ఎంతో కష్టపడి ఆ విద్యను కొనుక్కుంటున్నారు. ఇది రాజ్యాంగ మౌలిక సూత్రానికి విరుద్ధం. విద్యాసంస్థలు ఫీజులు ఎంత వసూలు చేయాలి, టీచర్లకు ఎంత జీతాలుగా చెల్లించాలి వంటి అంశాలతో విద్యా వ్యవస్థను వ్యాపారం చేయకూడదని మౌలిక సూత్రాలతో దేశంలో విద్యా హక్కు చట్టాన్ని రూపొందించారు. ఈ చట్టం నిబంధనలకు లోబడే ప్రైవేటు విద్యాసంస్థలు అనుమతులు పొందుతున్నారు. కానీ చట్టానికి విరుద్ధంగా విద్యాసంస్థలు రౌడీ మాముళ్లు లాగా ఫీజుల రూపంలో విద్యార్థుల మిగతా 3వ పేజీలో

# టిడ్కో సముదాయంలో మౌలిక వసతులు కరువు

▸ పూర్తయిన ఇళ్లకు రంగులు వేసి మమ అని పినించారు
▸ హామీలు తప్ప వసతుల కల్పనకు చర్యలు శూన్యం
▸ జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ పెంటేల బాలాజీ
▸ జనసేన నాయకులతో కలసి టిడ్కో గృహ సముదాయంను సందర్శించిన బాలాజీ



**చిలకలూరిపేట:-మేజర్ న్యూస్ :** పట్టణంలోని టిడ్కో గృహాల్లో ఉండే ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ పెంటేల బాలాజీ డిమాండ్ చేశారు. పార్టీ నాయ కులతో కలసి బుధవారం పట్టణానికి సమీపంలో ఉన్న 52ఎకరాల్లోని టిడ్కో గృహాలను ఆయన సందర్శించారు. ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టిడ్కో గృహాల్లో నివాసం ఉండే ప్రజలు అనేక సమస్యలు పెంటేల బాలాజీతో పంచుకున్నారు.

**రంగులు వేసి మమ అని పించారు**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి చెరువులకు వెళ్లే మార్గంలో నిర్మించిన టిడ్కో గృహ సముదాయంలోని 4,512 ఇళ్లను గత ప్రభుత్వ హయాంలో ఎక్కువ భాగం పూర్తి చేశారని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక జనసేన పార్టీ తరు పున బాలాజి నిరాహారదీక్ష చేస్తా నని చెపితే అప్పటికప్పుడు ఇచ్చా రని, ఈ ఐదు సంవత్సరాలనుండి అర కోర వసతులు సమకూర్చి, పార్టీ రంగులు వేసి టిడ్కో గృహాలు లబ్దిదారులకు కేటాయించినట్లు గొప్పలు చెబుతున్నారని పేర్కొ న్నారు. సరైన వసతులు కల్పించక పోవటంతో లబ్దిదారులు తమ సొంతింటికి వెళ్లలేకపోతున్నారని, ఇందువల్ల గృహ ప్రవేశాలు లేకుం డానే టిడ్కో గృహాలు శిధిలావస్తకు చేరుకున్నాయని ఆరోపించారు. పార్కు కోసం కేటాయించిన ప్రదేశం పిచ్చికంప పెరిగి పాములు ఇళ్లలోకి వస్తున్నాయని తెలిపారు . నెల రోజులు నుండి పారిశుధ్య నిర్వ హణ అస్సలు లేదని , ఈ ప్రాంతం లో నివాసం ఉండే ప్రజలకు సీజ నల్ వ్యాధులు ప్రబలు తున్నాయ ని ఆవేదన వ్యక్తం చేశారు. వీధి దీపాలు సరిగా లేక చీకటి పడితే కాలు బయట పెట్టాలంటే భయం వేస్తోందన్నారు, వసతులు కల్పిం చామని అధికారులు చెబుతున్నా వాస్తవరూపం దాల్చిన దాఖలాలు లేవన్నారు. గతం లో మహిళను చంపినప్పటికి సరైన రక్షణ ఏర్పా టు చేయడంలో విఫలం అయ్యా రని వాపోయారు . పొదలు విస్త రించి ఉండటం, మురుగునీరు వెలుపలికి వెళ్లేందుకు నిర్మాణాలు పూర్తిగా కొనసాగకపోవటంతో, రవాణా సౌకర్యాలు లేకపోవటం తదితర సమస్యలతో టిడ్కో గృహాల్లో నివాసం ఉండటానికి లబ్దిదారులు ముందుకు రావటం లేదన్నారు. మరో వైపు బ్యాంకుల నుంచి కనీస స్పందన కరువైంద న్నారు.ప్రభుత్వమే బ్యాంకురుణాలు ఇప్పించి, ఇళ్లు అప్పగిస్తామని మూడేళ్ల క్రితం హామీ ఇచ్చిందని, అది నేటికీ కార్యరూపం దాల్చలేద ని మండిపడ్డారు. నెరవేరని మంత్రి రజిని హామీలు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆదేశాల మేరకు పూర్తి స్థాయిలో వసతులు కల్పించటం జరిగిందని, ఇంకా లబ్దిదారులు కోరిన పక్షంలో అదనపు సౌకర్యాలు కల్పిస్తామని మున్సిపల్ చైర్మన్ రఫాని గతంలో పలుమార్లు హామీలు ఇచ్చినా ఆ హామీలు నెర వేరలెదన్నారు. లబ్దిదారులు కోరిన విధంగా స్కూల్ బస్సు, రవాణా సౌకర్యం వంటివి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, సంబంధిత సౌకర్యాలు కల్పించేందుకు మంత్రి సిద్ధంగా ఉన్నారని చెప్పిన మాటలు, హామీలు ఇప్పటి వరకు అమలు పరచలేదన్నారు. అన్ని రకాల వసతులు నెలకొల్పాలని, విద్యార్థినీ విద్యార్థులకు రవాణ సౌకర్యం కల్పించే విధంగా చిలకలూరిపేట మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. టిడ్కో గృహ సముదాయ ములో నివాసముంటున్న వారికి ప్రత్యేక పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేసి పట్టణంలోని ఇతర ప్రాంతాలలో వారికి ఉన్నటువంటి ఓట్లను ప్రస్తుత నివాస ప్రాంతం లో ఏర్పాటు చేసే పోలింగ్ బూత్ లకుబదిలీ చేయాలని సూచిం చారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి టిడ్కో గృహ సముదా యంలో ఉన్న ప్రజల కష్టాలు తీర్చాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి తోట రామాంజనేయులు, పేట రూరల్ మండల ఉపాధ్యక్షులు తిమ్మిశెట్టి కోటేశ్వరరావు, పట్టణ నాయకులు అనిల్, మురికిపూడి గ్రామం అధ్యక్షులు అనిల్ కుమార్, యడ్లపాడు మండల ఉపాధ్యక్షులు మల్లా కోటి, గోపి, వీర మహిళా నాయకులు అమరేశ్వరి భూలక్ష్మి, అంకమ్మ, సాయి, తేజ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన సహజ వనరులు మనకే కేటాయించాలి

**ఆంధ్రతీరంలో ని చమురు నిక్షేపాలు కార్పొరేట్ల పరం కాకుండా ఆపాలి**

**జీ.బేసిన్ లోని గ్యాస్. చమురు లో ఆంధ్రుల వాటా పై సమావేశంలో వక్తల అభిప్రాయం**



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** ఆంధ్ర తీరంలోవున్న చమురు నిక్షేపాలు దేశ ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్నే మార్చ బోతు న్నాయని, కే జీ బేసిన్ లోని చమురు, గ్యాస్ లపై మన వాటాను తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమయిందని పలువురు వక్తలు అభి ప్రాయ పడ్డారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళ వారం రాత్రి జీ.బేసిన్ లోని గ్యాస్. చమురు లో ఆంధ్రుల వాటా పై సమావేశం నిర్వహిం చారు. సమావేశానికి సీనియర్ న్యాయవాది, కమ్యు నిస్టు పార్టీ నాయకులు రావిపాటి వెంకటేశ్వ రరావు ఆర్వీ అధ్యక్షత వహిం చారు. ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ కాకినాడ కు 30 కిలోమీటర్ల దూరాన సము ద్ర గర్భంనుండి జనవరి 7న ముడి చమురు ఉత్పత్తి ప్రారంభ మయిం దని, క్రిష్ణా గోదావరి బేసిన్ లో గ్యాస్ తోపాటుగా చమురు ఉత్ప త్తి విలువ కొన్ని లక్షల కోట్లకు మించి ఉంటుంద న్నా రు.ఆంధ్ర తీరంలో వున్న చమురు నిక్షేపాలు దేశ ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్నే మార్చ బోతున్నాయని,ప్రపంచంలో ఏప్రాంతంలో నైనా స్దానికంగా లభ్యమయ్యే సహజ వనరులను ఉపయోగిం చుకునే హక్కు ఆప్రాంతానికే వుంటుంద నేది సహజ న్యాయ సూత్రం మన్నారు. 12 వ ఆర్థిక సంఘం చెప్పిన దానినిబట్టి సహజవన రులు ఏ రాష్ట్రంలో వుంటే అక్కడ ఉత్పత్తి లో 50 శాతం కేటా యిం చాలి కాని ఇందుకు భిన్నంగా ఏపీలో కొన సాగుతున్న విధానాన్ని వివరిం చారు. మన అవసరాలు తీర్చ కుండానే, 1500 కి.మీ. దూరా నవున్న గుజరాత్, మహారాష్ట్ర కు మన తీరం నుండి గ్యాస్ ను తర లిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ అండతో సహజవనరులు రిలయన్స్ పాలవుతున్నాయని, మన వాటా మనకు ఇస్తే వంటగ్యాస్ ను రూ.100 కే సరఫరా చేయ వచ్చన్నారు. చమురు, గ్యాస్ అన్వేషణ లన్ని ఓ ఎన్ జి సి తోను, కట్టపెట్టేది కార్పొరేట్ శక్తులకా అని మండి పడ్డారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల చేతకాని తనంతో సహజ సంపద కార్పొరేట్ల పరం అవుతుందన్నారు. సహజ వనరులను కాపాడుకుందాం. సంపదను సృష్టిద్దాం పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కేజీ బేసిన్ సాధన సమితి నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్ రావు, శ్రీహరి, సిపిఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ, పేలూరి రామారావు, సిపిఎం నాయకులు బొల్లు శంకరరావు, మానుకొండ ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, షేక్ జరీనా సుల్తా నా, ఇనగంటి జగదీష్, మల్లి బాబు, షేక్ అజారుద్దీన్, నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం, బీఎస్పీ పల్నాడు జిల్లా ఇన్చార్జి నల్లపు కోటే శ్వరరావు,లోక్ సత్తా మాదాసు భాను ప్రసాద్ , బొంతాపృథ్వీరాజ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ, బిసి యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు వేముల శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చెరుకుపల్లి నిర్మల, ఏఐవైఎఫ్ పలనాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు అద్దంకి బాబు మాదిగ, క్రాంతి కుమార్ మాదిగ, సీమాంధ్ర శ్రేయస్సు సాధన సమితి షేక్ అల్లాబక్షు, జన క్రాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ గౌస్, నాయుడు శివకుమార్, గాత్రం భగత్ సింగ్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కాసా సాంబయ్య, సిపిఐ నాయకులు బొంత భగత్ సింగ్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు తలారి డ్యానీ, మేకపోతుల నాగే శ్వరరావు, జాన్ వెస్లీ, కంభంపాటి రత్నాకర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# వేమగిరిలో ఎయిర్‌టెల్ సెల్ టవర్



**పిడుగురాళ్ల రూరల్, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ళ మండలం గుత్తికొండ గ్రామ పంచాయతీ పరిధిలోని వేమగిరి గ్రామంలో బుధవారం పాస్టర్ కొత్తపల్లి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో గుత్తికొండ పంచాయితీ అధికారులు పాల్గొన్నారు. గ్రామానికి ఎయిర్టెల్ టవర్ మంజూరైన విషయాన్ని అధికారులు తెలియపరచగా గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. తదుపరి గ్రామ పెద్దలైన గోంగూర సైదా మాట్లాడుతూ 40 సంవత్సరాల నుంచి ఇక్కడే వేమగిరి అడవిలో జీవనం చేస్తున్నాము, పింఛన్ రేషన్ బియ్యం కొరకు సిగ్నల్స్ లేని కారణంగా గుత్తికొండ వెళ్లవలసి వస్తుందని, ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని తెలియజేశారు. తదుపరి మ్రరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికైన ప్రభుత్వ అధికారులు స్పందించి రహదారి, కరెంటు, ఇళ్ల పట్టాలు ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను కోరారు. గ్రామస్తులు మాట్లాడుతూ అప్పుడప్పుడు ఇలా ప్రభుత్వ అధికారులు మా వేమగిరి గ్రామానికి వచ్చి, మా సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని కోరారు. అనంతరం గ్రామస్తులు ఇన్నాళ్ళకు ఎయిర్టెల్ సెల్ టవర్ చేసినందుకు ప్రభుత్వా అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశానికి డి.వై.ఆర్.ఒ పి నీలిమాదేవి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సరికొండ గోవిందరాజు, వారి సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ రవీంద్రరెడ్డి, వీఆర్వో జీవ్లా నాయక్ పాల్గొన్నారు.

# రాజుపాలెం తహశీల్దార్‌గా హరి బాబు



**రాజుపాలెం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామ నూతన తహసీల్దారుగా యమ్. హరిబాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ప్రకాశం జిల్లా మరి పూడి తహసీల్దార్ గా పనిచేసిన ఆయన బదిలీపై రాజుపాలెం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. సిబ్బంది సైతం విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేయాలని ఆయన సూచించారు.

గుంట స్కూల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం..

# వైద్య శిబిరాన్ని సందర్శించిన గబ్రు నాయక్..



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలో బుదవారం ఎల్ఐసి కృష్ణారావు బజార్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో గల తొమ్మిదవ వార్డు సచివాలయం లోనీ జానపాడు రోడ్డులో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎల్ ఈ) లో జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 వైద్య శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 370 మంది రోగులకు వైద్య సేవలు అందించినట్లు వైద్యులు పి అనిల్ కుమార్ తెలిపారు. వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ గిరి కుమార్ , వార్డు కౌన్సిలర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వైద్య రంగంలో ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి విప్లవత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. దీనిలో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 అమలు జరుగుతుందన్నారు. జగనన్న వైద్య శిబిరాన్ని గురజాల డివిజనల్ లెవెల్ డెవలప్మెంట్ ఆఫీసర్ నాయక్ సందర్శించారు. వైద్య శిబిరంలోని రోగులను పలకరించి వైద్య శాఖలకు సంబంధించి వివరాలు అడిగారు. అలాగే పాల్గొన్న వైద్యులను అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు అడిగి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన రోగులకు జగనన్న వైద్య కిట్టును అందజేశారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య అధికారి. ఆంజనేయులు,ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సూపర్వైజర్ రాజ్యం, ఏమ్. సీతారామయ్య, బి. చిరంజీవి, జీ . సుధారాణి, పీ .సుజాత, కే.పావని, సచివాలయం ఆరోగ్య కార్యకర్త కే. రత్న కుమారి , సచివాలయం అడ్మిన్ ఇల్లురి. వెంకటేశ్వర్లు, ఏ. నాగలక్ష్మి, సుదీర్, శ్రీ గాయత్రి, ఏస్. జోస్న, వై. రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

# గురజాల టిడిపి అభ్యర్థిగా యరపతినేని

## -7 వ సారి అవకాశం కల్పించిన చంద్రబాబుకు ధన్యవాదాలు

### తెలిపిన ఎరపతినేని

నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా



టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబును గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఉండవల్లిలో నాయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇంకా కష్టపడి మంచి మెజారిటీతో విజయం సాధించాలని దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. చంద్రబాబు ఆశీర్వాద బలం, ప్రోత్సాహం వల్లే ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అక్రమ కేసులను తట్టుకొని గురజాలలో ప్రజాసామ్యసలపై పోరాడగల్గుతున్నామని యరపతినేని అన్నారు. పార్టీ కార్యకర్తలకి అండగా ఉన్నామని యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. తన మీద నమ్మకంతో 7 వ సారి గురజాల అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేసే అవకాశం కల్పించిన చంద్రబాబు నాయుడు గ, మరీ ముఖ్యంగా నియోజవర్గ అభివృద్ధికి పాటుపడే మహద్భాగ్యాన్ని కల్పించిన గురజాల ప్రజలకు యరపతినేని శ్రీనివాసరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజలకి,కార్యకర్తలకి మరింత అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# ప్రైవేటు విద్యాసంస్థల ఫీజులు వసూల్

(మొదటి పేజీ తరువాయి)

తల్లిదండ్రుల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారు. ఆయా విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కనీస వేతన చట్టం అమలు చేయకుండా కేవలం రూ. 10,000ల లోపు జీతాలు చెల్లిస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారు.

**ఫార్మేటివ్ ఎస్సెస్మెంట్ 3**

18(2) ప్రకారం పాఠశాలల్లో కల్పిస్తున్న సదుపాయాలు, ఉపాధ్యాయ జీతాలు, ఖర్చులు కలిపి దానికి అనుగుణంగా విద్యార్థుల ఫీజులు నిర్ణయించాలి. ఈ ఫీజులు జీవో నెంబర్ 53, 54 లోబడి ఉండాలి. రూ. 20,000లకు మించకూడదు. కానీ ఈ జీవోలను రాష్ట్ర ప్రభుత్వం చట్టంగా మార్చక పోవడం వల్ల విద్యాసంస్థలు కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నాయి. విద్యా సంస్థలకు ఫీజులు రూపేనా వచ్చే ఆదాయంలో 15(4) ప్రకారం పాఠశాల యజమాన్యం 5 శాతం మాత్రమే లాభం పొందాలి. ఫీజుల ద్వారా వచ్చే ఆదాయంలో 50 శాతం ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది జీతాలకు కేటాయించాలి. 15 శాతం ఉపాధ్యాయుల భవిష్య నిధి, భీమాకు కేటాయించాలి. మిగిలిన 30 శాతాన్ని గ్రంథాలయాల కోసం, పుస్తకాల కొనుగోలు కోసం, ఫర్నిచర్ ఏర్పాటు, ప్రయోగశాలల ఏర్పాటుకు కేటాయించాల్సి ఉంది.

**ఒలంపియాడ్, ఈ టెక్నో వంటి పేర్లు పెట్టకూడదు**

జీవ ప్రకారం తరగతులకు ప్రత్యేక పేర్లు పెట్టకూడదు. ఉదాహరణకి ఒలంపియాడ్, ఈ టెక్నో, డిజిటల్ తరగతులు, ఐఐటి, జేఈఈ వంటి పేర్లు పెట్టి తరగతులు నిర్వహించకూడదు. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఈ తరహా పేర్లతో విద్యాసంస్థలు వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఈ పదాలను పెట్టకూడదని కేవలం ఆంగ్లము లేదా తెలుగు మాధ్యమ పాఠశాలలో అని మాత్రమే ఉండాలని అనేకసార్లు కోర్టు హెచ్చరించింది. ఈ నిబంధనని విద్యాశాఖ ఎక్కడ అమలు చేయట్లేదు. బహిరంగంగా బోర్డులు పెట్టి విద్యాసంస్థలు ఈ తరహా తరగతులు నిర్వహిస్తుంటే జిల్లా యంత్రాంగం గానీ, విద్యాశాఖ అధికారులు కానీ స్పందించిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రైవేటు విద్యాసంస్థల్లో నిబంధనలకు అనుగుణంగా తరగతులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘ నాయకులు, స్థానికులు కోరుతున్నారు.

# దుర్గారావు కుటుంబానికి అండగా ఉంటా

## రూ.4 లక్షల చెక్కును అందజేసిన జూలకంటి బ్రహ్మారెడ్డి

**విజయపురిసౌత్, మేజర్ న్యూస్ :** గత నెల 28 న వెల్దుర్తి మండలంలో ఆత్మహత్య కు పాల్పడ్డ మత్యకారుడు చోడిపల్లి దుర్గారావు కుటుంబాన్ని మాచర్ల టీడీపీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి బుధవారం పరామర్శించారు. మాచర్ల మండలం విజయపురిసౌత్ లోని దుర్గారావు స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులకు 4 లక్షల రూపాయల చెక్కును అందజేశారు.అనంతరం బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పోలీసుల దాష్టికానికి బలైన దుర్గారావు ను ఆత్మహత్య గా చిత్రీకరించినట్లు చెప్పారు, .మత్యకారులకు టీడీపి ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.టీడీపి అధికారంలోకి రాగానే దుర్గారావు భార్యకు ఉపాధి కల్పించి,ముగ్గురి పిల్లలను చదివించే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. ముందుగా చింతల తండా గ్రామంలో ఈ నెల 1 వ తేదీన రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన రమావత్ బుజ్జిబాయ్ స్వగృహానికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి,మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్,నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు వజ్రం నాయక్,గుండాల శ్రీను,విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి,జనసేన పార్టీ అధ్యక్షుడు రాహుల్,మత్యకారుల సంఘం మాజీ అధ్యక్షుడు ఎరిపల్లి వెంకటేశ్వర్లు,మైలపల్లి అప్పలరాజు, సిహెచ్ అప్పలరాజు, ఆడెపు కోటయ్య,కట్టారాజు తదితరులు ఉన్నారు

# మహిళల్లో రక్తహీనతను నివారించాలి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో మాతృ మరణాలపై కలెక్టర్ శివశంకర్ అధ్యక్షతన జిల్లాస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాతృ మరణాలు సంభవించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలైన చంద్రాజుపాలెం, నాదెండ్ల, యడ్లపాడు, మరియు దుర్గి నుండి సిబ్బంది మరియు ప్రైవేట్, ప్రభుత్వ గైనకాలజిస్టులు పాల్గొన్నారు. మాతృభరణాలకు గల కారణాలను విచారించి వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రధానంగా మాతృ మరణాలు రక్తహీనత వలన జరగవచ్చునని వీటిని నివారించడానికి హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లలో గర్భిణీ స్త్రీలతో హిమోగ్లోబిన్ శాతం ను పెంపొందించేందుకు హెల్త్ క్లబ్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా రక్తహీనతను నివారించుటకు గాను తీసుకోవలసిన పోషకాహారం మరియు యోగా ఎక్సర్సైజులను ఉదయం మరియు సాయంత్రం వేళల్లో వారికి అవగాహన ద్వారా కల్పించాలని వైద్యులకు సూచించారు. మాతృ మరణాలు సంభవించినటువంటి గర్భిణీ స్త్రీల యొక్క ఎం సి హెచ్ కార్డులను పరిశీలించారు. జిల్లాలో మాతృమరణాలు తగ్గించేవిధంగా చర్యలు చేపట్టాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి, డి.ఐ.ఓ. బి.గీతాంజలి, గైనకాలజిస్ట్ మంత్రు నాయక్, డాక్టర్లు రంగారావు, వసంతరాయ, వెంకట్రావు, లక్ష్మీకుమారి, శిరీష్, బుచ్చిబాబు, ఉమారాణి, పీడీ, తదితరులు పాల్గొన్నారు.

# పుష్పాలంకరణ వేడుకకు హాజరైన జూలకంటి బ్రహ్మారెడ్డి

**విజయపురిసౌత్, మేజర్ న్యూస్:** మాచర్ల మండలం నాగులవరం గ్రామంలోని టీడీపీ నాయకుడు గన్నెబోయిన దుర్గయ్య కుమార్తె శిరీష పుష్పాలంకరణ వేడుకకు మాచర్ల టీడీపీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మా రెడ్డి బుధవారం హాజరై ఆశీర్వదించారు.ముందుగా నాగులవరం గ్రామానికి చేరుకున్న బ్రహ్మారెడ్డి కి డప్పువాయిద్యాలతో బాణసంచా కాలుస్తూ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, గుండాల శ్రీను, టీడీపీ నాయకులు గన్నెబోయిన వెంకటేశ్వర్లు, లింగరాజు, బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, వస్తుపూరి శ్రీరామూర్తి, గోవిందు, గొట్టిముక్కల బాబు, డీలర్ వెంకటేశ్వర్లు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ కార్యాచరణపై.. ఎమ్మెల్సీ జంగా ఆత్మీయ సమావేశం

**(మొదటి పేజీ తరువాయి)**

తెస్తున్నారు. గత కొంతకాలంగా గురజాల సీటు కోసం అధిష్ఠానం పెద్దల వద్ద తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన జంగా కృష్ణమూర్తి ఈసారి నాకే అవకాశం కల్పించాలని కోరారు. తన సన్నిహితులతో గత నెలలో దాచేపల్లిలో ఆత్మీయ సమావేశం నిర్వహించాలని తలపెట్టారు. ఈ విషయం తెలుసుకున్న అధిష్ఠానం సమావేశాన్ని వెంటనే ఆపేసి హుటాహుటిన తాడేపల్లికి బయలుదేరి రావాలని ఆదేశించారు. గత కొంతకాలంగా ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా నేటికీ గురజాల సీటు విషయంలో స్పష్టత లేకపోవడంతో కొంత సందిగ్ధతకు గురయ్యారు. ఈ నేపథ్యంలో జంగా తన అనునూ యులతో మాచవరం, గుంటూరులలో సమావేశం నిర్వహించారు. ఈ తరుణంలోనే..జంగా పార్టీ మారతాడు..టిడిపిలోకి వెళుతున్నాడు... అంటూ సోషల్ మీడియా వేదికగా పుకార్లు షికార్లు చేశాయి. ఇప్పటికి చేస్తూనే ఉన్నాయి. నాపై వస్తున్న పుకార్లకు సమాధానం ఇవ్వటంతో పాటు, తన రాజకీయ ప్రణాళికను కూడా ఈ సమావేశంలో తన స్నేహితులతో పంచుకుని ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపధ్యంలో నేడు పిడుగురాళ్లలో నిర్వహించ తలపెట్టిన ఆత్మీయ సమావేశానికి అధికంగా తరలి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. అయితే,కొంతమంది చేస్తున్న అసత్య ప్రచారాలపై కూడా సమావేశంలో క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది. అదేవిధంగా, గత ఐదేళ్ల పరిపాలనలో జరుగుతున్న పరిణామాల గురించి మాట్లాడుకోవడానికి సమావేశం ఏర్పాటు చేశారని,పార్టీ మారే ఆలోచన జంగాకు లేదని తెలుస్తోంది. కొంతమంది జంగా వ్యతిరేకులు పనికట్టుకొని పార్టీ మారుతున్నట్లు అసత్య ప్రచారం చేశారని ప్రచారం నిజంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది . నేను అసంతృప్తితో ఉన్నది కొందరు నాయకులు చర్యల వల్లే గాని, పార్టీ మీద కాదని జంగా ఈ సమావేశంలో స్పష్టం చేయనున్నట్లు తెలుస్తోంది. నమ్ముకున్న నాయకులు, కార్యకర్తల కోసం వారికి అన్యాయం జరగకుండా ఉండాలని భావిస్తున్నానన్నారు. గురజాల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకుపోవడానికే నేను టికెట్ ఆశిస్తున్నానని జంగా అంటున్నట్లు తెలుస్తోంది. ఈరోజు జరుగుతున్న ఆత్మీయ సమావేశంలో జంగా ఏం మాట్లాడుతారు... కార్యకర్తలకు ఏ దిశా నిర్దేశం చేస్తారు...అని ప్రతి ఒక్కరు ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నారు.

# ప్రధాన పార్టీలలో.. కొనసాగుతున్న అంతర్యుద్ధం..!!

**(మొదటి పేజీ తరువాయి)**

కల్పిస్తున్నారు. నెలవారి భత్యంతో పాటుగా వారికి అవసరమైన వాహనాలను కూడా సమకూర్చుతున్నారు. గ్రామాలలో నిరంతరం నిఘా ఏర్పాటు చేయడంతో పాటుగా తమకు సంబంధించిన ఓట్లను ఎవరు కొల్లగొట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత పార్టీ బూతు కన్వీనర్లను అప్రమత్తం చేస్తున్నారు. ఇది ప్రధాన పార్టీలలో తరచుగా జరిగే వ్యవహారం అయినప్పటికీ రానున్న రోజులలో పార్టీలు వ్యూహాత్మకంగా వ్యవహరించే సందర్భంలో తమ కేడర్ను కొనుగోలు చేస్తారేమోనన్న భావనతో నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

**స్వపక్ష నేతలపై సైతం రాజకీయం :**

రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉన్న ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రత్యర్థి పార్టీల వారిని ఎదుర్కొంటూనే తమకు ఉనికికి ఆటంకం కలిగించే స్వపక్ష నేతలపై కూడా రాజకీయం చేయడంలో వ్యూహాత్మకంగా పావులు కదిపే నేతలు జిల్లాలో అధికంగానే ఉన్నారు. ముఖ్యంగా ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేన, బిజేపి ,కాంగ్రెస్ లాంటి పార్టీలలో ఈ జాడ్యం ఎక్కువగా కన్పిస్తోంది. గ్రామ స్థాయి నేత దగ్గర నుంచి అసెంబ్లీ కి పోటీ చేసే నేతల వరకు ఆధిపత్య రాజకీయాలు నడుస్తూనే ఉన్నాయి.కాగా, 2024 ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న తరుణంలో అసెంబ్లీ సీట్లను ఆశించే వారు ఎక్కువగా ఉన్నారు. ఈ తరుణంలో తనకు ప్రత్యర్థితోనే ఇబ్బందులు అనుకుంటే స్వపార్టీ నుంచే పోటీ అధికమవుతోన్న నేపధ్యంలో జిల్లా వ్యాప్తంగా నేతలు ఇబ్బందులు పడుతున్నారు. ఈనేపధ్యంలో కొందరు పార్టీ కోసం ముందుకు వస్తే, మరి కొందరు కావాలనే ఇబ్బందులు సృష్టించి ప్రత్యర్ధి పార్టీలకు మేలు చేస్తున్నారన్న భావన వారిలో వ్యక్తమవుతోంది. ఈ తరుణంలో ఎవరిని నమ్మాలో.. ఎవరిని నమ్మకూడదో తెలియక ఆయా పార్టీల నేతలు ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా వుండగా, ఎన్నికల సమయంలో వచ్చి అంతో ఇంతో ఖర్చు చేస్తూ నియోజకవర్గంలో హడావుడి చూస్తూ టిక్కెట్ నాదే నంటూ నమ్మబలికి ఎన్నికల తర్వాత పత్తాలేకుండా పోతున్నారు. ఇలాంటి వారి విషయంలో అధిష్ఠానం కూడా అప్రమత్తంగా ఉండన్న భావనను ఆయన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కొందరు కావాలనే మూటలు గట్టుని వస్తున్నారన్న భావన కూడా ఉంది. జిల్లా వ్యాప్తంగా ఈ జాడ్యం ప్రధాన పార్టీలలో అధికంగా కన్పిస్తుంది. ఇదిలావుండగా, ప్రత్యర్ధి పార్టీలో నుంచి వచ్చి న నేతలకు అధిష్ఠానం పెద్దలు సీటు కన్ఫర్మ్ చేస్తున్న వైనంపై పార్టీలో చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి గుంటూరు జిల్లా లో 17 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న నేపధ్యంలో అన్నీ నియోజకవర్గాలలో ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ఈతరుణంలో కొన్నిఇ స్వయం కృపరాదం కారణంగా ఓడిపోతే కొన్ని సీట్లు పార్టీలోనే ఉండి ద్రోహం చేసేవారి(కోవర్టుల) కారణంగా ఓడిపోతామన్న భావనలో కూడా కొందరు నేతలు ఉన్నారు. అలాంటి వారిని పార్టీకే దూరంగా ఉంచాలంటే వారిపై కోవర్టు ముద్ర వేయక తప్పదన్న వాదన కూడా విన్పిస్తుంది.

**నియోజకవర్గాలలో ఎప్పటి కప్పుడు సర్వేలు:**

ప్రధాన పార్టీల నుంచి పోటీ చేయాలనుకున్న నేతలు ఎప్పటికప్పుడు నియోజకవర్గాలలో సర్వేలు చేయించుకుంటున్నారు. పల్నాడు జిల్లాలోని 7 నియోజకవర్గాలలో ఏడాదిన్నర నుంచే సర్వేలు చేయించుకుంటున్న తరుణంలో సర్వేల ఆధారంగా వ్యూహాలు మార్చుకుంటున్నారు. ఇదిలావుండగా, కొన్ని నియోజక వర్గాలలో గెలుపుకోసం అభ్యర్ధులను మార్చాలన్న యోచనలో ప్రధాన పార్టీలు ఉన్నట్లు సమాచారం అందుతోంది. కాగా, వైసిపి ఇప్పటికే చిలకలూరిపేట అభ్యర్ధిని మార్చడమే కాకుండా ఏకంగా ఎంపి అభ్యర్ధిగా యాదవ సామాజిక వర్గంకు చెందిన మాజీ మంత్రి అనిల కుమార్ యాదవ్ను రంగంలోకి దించింది. గతంలో నర్సరావుపేట నియోజకవర్గం ఎంపిగా లావు కృష్ణదేవరాయలు ప్రాతినిధ్యం వహించారు. అయితే ఆయన వైసిపికి రాజీనామా చేయడంతో వైసిపి అధినేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎంపి అభ్యర్ధిగా అనిల్ కుమార్ యాదవ్ను బరిలోకి తీసుకువచ్చారు. ఇదిఇలా వుండగా, గెలుపుకోసం వ్యూహప్రతివ్యూహాలలో భాగంగా అభ్యర్ధులను కూడా మార్పు చేస్తున్న తరుణంలో నియోజక వర్గాలలో అసెంబ్లీ సీట్లను ఆశిస్తున్న నేతల గుండెల్లో గుబులు పుడుతోంది.

# చంద్రబాబు ఎప్పుడూ ప్రజల మనిషే





## యడ్లపాడులో నిజం గెలవాలి యాత్రలో పాల్గొన్న భువనేశ్వరి

**యడ్లపాడు, మేజర్ న్యూస్ :** చంద్రబాబు ఎప్పుడూ ప్రజల మనిషే అని, కార్యకర్తలే మా కుటుంబమని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నిజం గెలవాలి యాత్రలో భాగంగా పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం యడ్లపాడు మండలంలో నారా భువనేశ్వరి పర్యటించారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు అరెస్టుతో మనోవేదనకు గురై మృతి చెందిన ఆ పార్టీ కార్యకర్త కుటుంబసభ్యులను ఆమె పరామర్శించారు. యడ్లపాడుకు చెందిన తెదేపా కార్యకర్త మొగిలి సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కుటుంబసభ్యుల యోగక్షేమాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి మూడు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్రమ కేసులతో ఆయన్ను ఇబ్బంది పెట్టాలని చూసి 53 రోజుల పాటు రాజమహేంద్రవరం జైల్లో నిర్బంధించి సాధించింది శూన్యమని ఆమె ప్రభుత్వానికి చురకలు వేశారు. ప్రజల సొమ్ము కాజేశారనే అభియోగాలు మోపి అక్రమంగా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ఆరోపణలు చేసిన వారు కోర్టులకు చంద్రబాబు తప్పు చేసినట్లు ఒక్క ఆధారం కూడా ఎందుకు చూపించలేక పోయారని ఆమె ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం, యువతకు ఉద్యోగాలు కల్పించాలని చంద్రబాబు పెద్దపెద్ద సంస్థలను తీసుకొచ్చారని తెలిపారు. దాంట్లో ఏదో తప్పు జరిగిందంటూ తప్పుడు కేసులు పెట్టారని అన్నారు. కానీ చివరకు వారికి ఏం దొరకలేదన్నారు. అదే చంద్రబాబులో గొప్పతనమన్నారు భువనేశ్వరి. ఎప్పుడూ ప్రజల కోసమే ఆలోచించే చంద్రబాబు ఏ రోజూ డబ్బు కోసం పని చేయలేదన్నారు. తమ కుటుంబ సభ్యులు కూడా ఎప్పుడూ ప్రజల డబ్బును ఆశించలేదని.. ఆశించబోరు అని పేర్కొన్నారు. చంద్రబాబు జైలులో ఉన్నప్పుడు కూడా తెదేపా బిడ్డల గురించే ఆలోచించేవారని గుర్తుచేశారు. కష్టాల్లో మాకు అండగా ఉన్న ప్రజలను, మరణించిన వారి కుటుంబాలను పలకరించాలనే నిజం గెలవాలి యాత్ర చేపట్టినట్లు తెలిపారు. చంద్రబాబు జైలులో ఉన్న 53 రోజులు మహిళలు సహా ప్రతిఒక్కరూ పోరాటం చేశారని.. అది జీవితంలో మరిచి పోలేమని అన్నారు. నిజం గెలవాలి యాత్రలో భాగంగా పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలో నారా భువనేశ్వరి పర్యటించారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు అరెస్టుతో మనోవేదనకు గురై మృతి చెందిన ఆ పార్టీ కార్యకర్త కుటుంబసభ్యులను ఆమె పరామర్శించారు. యడ్లపాడుకు చెందిన తెదేపా కార్యకర్త మొగిలి సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కుటుంబసభ్యుల యోగక్షేమాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి మూడు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండ గా వుంటుంది అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముందుగా యడ్లపాడు వద్ద మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు, పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు భువనేశ్వరికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. భువనేశ్వరి నేరుగా వచ్చి భరోసా కల్పించడం.. మాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని తెలిపారు. స్థానికంగా ఉన్న మహిళలతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నరసరావుపేట నియోజకవర్గంలో బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు భువనేశ్వరి బయలుదేరి వెళ్లారు.

**అడుగడుగునా అభిమానం**

యడ్లపాడు పర్యటనకు వచ్చిన భువనేశ్వరికి పెద్ద ఎత్తున తెలుగు మహిళలు సంఘీభావం తెలిపారు. మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి ఆధ్వర్యంలో మహిళలు పెద్దఎత్తున భువనేశ్వరికి స్వాగతం పలికారు. పట్టణం, మండలాల నుంచి మహిళలు భారీగా తరలివెళ్లి భువనేశ్వరితో ఫొటోలు దిగుతూ సంతోషం వ్యక్తం చేశారు. భువనమ్మ.. మీకు మేమున్నాం.. ధైర్యంగా ఉండండి.. అంటూ భరోసా ఇచ్చారు.

# ఎంతపని చేశావు తల్లీ!..

## భర్తపై కోపంతో ముగ్గురు పిల్లలకు విషమిచ్చి..

**మాచర్ల,మేజర్ న్యూస్ :** తనతో భర్త గొడవ పడటాన్ని జీర్ణించుకోలేకపోయిన ఆ మహిళ.. టీలో ఎలుకల మందు కలిపి భర్తతోపాటు పిల్లలకు ఇచ్చి, తానూ తాగింది. ఈ ఘటనలో ముగ్గురు పిల్లలతోపాటు ఆమె మృత్యువాత పడగా.. భర్త ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన పల్నాడు జిల్లా మాచర్ల మండలం నారాయణరెడ్డిపురంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. నారాయణరెడ్డిపురం గ్రామానికి చెందిన రమావత్ రవినాయక్ తన అక్క కూతురైన వసంతను 14 ఏళ్ల కిందట వివాహం చేసుకున్నారు. వీరికి భానుప్రకాశ్ (12), కార్తీక్‌ప్రకాశ్ (7), కవలలు ఈశ్వర్, ఉమేశ్వర్ (రెండున్నరేళ్లు) సంతానం. రవినాయక్ హైదరాబాద్‌లో ఆటో నడుపుతూ వారానికోసారి స్వగ్రామానికి వచ్చి వెళుతున్నారు. ఈ నేపథ్యంలో ఆ కుటుంబానికి అప్పులు అధికమయ్యాయి. దీంతో వసంతకు పుట్టింటివారు ఇచ్చిన ఒకటిన్నర ఎకరాల పొలం అమ్మి అప్పులు తీరుద్దామని భార్యకు రవినాయక్ చెప్పారు. అందుకు ఆమె ససేమిరా అనడంతో తరచూ వారి మధ్య గొడవలు జరిగేవి. ఇదే విషయాన్ని రవినాయక్ తన అక్క సరస్వతికి చెప్పగా స్థలం విక్రయించేందుకు ఆమె కూడా అంగీకరించలేదు. ఈ క్రమంలోనే ఈ నెల 4న (ఆదివారం) ఉదయం భార్యభర్తల మధ్య ఘర్షణ జరిగింది. దీంతో మనస్తాపానికి గురైన వసంత



భర్తతోపాటు ముగ్గురు పిల్లలకు టీలో ఎలుకల మందు కలిపి ఇచ్చింది. కొంచెం టీ తాగిన తర్వాత చేదుగా ఉందంటూ భర్త కింద పడేశారు. ఆ సమయంలో రెండో కుమారుడు కార్తీక్ ప్రకాశ్ తాతగారి ఇంట్లో ఉన్నాడు. ఆ తర్వాత పిల్లలతో కలిసి పొలానికి వెళ్లారు. మధ్యాహ్నం తర్వాత పిల్లలకు వాంతులు కావడంతో వెంటనే మాచర్లలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికీ టీలో విషం కలిపిన విషయం ఆమె చెప్పలేదు. పిల్లల పరిస్థితి విషమంగా మారడంతో ప్రైవేటు వైద్యుడి సూచనతో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. రాత్రి 10 గంటల సమయంలో తాను టీలో ఎలుకల మందు కలిపి తాగించానని ఆమె చెప్పడంతో అక్కడి సిబ్బంది సంబంధిత చికిత్స ఆరంభించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో నరసరావుపేట ఆసుపత్రికి పిల్లలను తరలిస్తుండగా.. మార్గమధ్యలో ఈశ్వర్ మృతి చెందాడు. సోమవారం పిల్లలిద్దరినీ హైదరాబాద్ తీసుకెళుతుండగా మార్గమధ్యలో భానుప్రకాశ్ చనిపోయాడు. మంగళవారం గుంటూరు ఆసుపత్రిలో తల్లి వసంత, హైదరాబాద్‌లో కుమారుడు ఉమేశ్వర్ చికిత్స పొందుతూ మృతి చెందారు. ప్రస్తుతం రవినాయక్ గుంటూరులో చికిత్స పొందుతున్నారు.

**మొత్తం నలుగురు మృతి**

మాచర్ల, మేజర్ న్యూస్: మాచర్ల మండలం నారాయణరెడ్డి పురంలో గత ఆదివారం చోటు చేసుకున్న సంఘటనలో బుధవారం మరో విషాదం చోటు చేసుకుంది భార్యాభర్తల వివాదంలో భార్య వసంత తీసుకున్న దుర్మార్గమైన కఠినమైన నిర్ణయానికి ముగ్గురు పిల్లలుతో సహా తాను బలైపోయింది. గత ఆదివారం నాడు భార్య భర్తల మధ్య జరిగిన ఘర్షణలో భర్త రమావత్ రవి నాయక్ ముగ్గురు కుమారులైన భాను ప్రకాష్, ఈశ్వర్, ఉమేశ్వరులకు ఎలుకల మందు కలిపిన టీని ఇచ్చి తాను కూడా తాగడంతో కుటుంబ సభ్యులంతా ఆసుపత్రి పాలయ్యారు. వారిలో ఈశ్వర్ ఆదివారం చనిపోగా భాను ప్రకాష్ మంగళవారం చనిపోయాడు. ఉమేశ్వర్, తల్లి వసంత బుధవారం హాస్పటల్ లో చికిత్స పొందుతూ చనిపోయారు. మధ్యాహ్నం ఉమేశ్వర్ మృత దేహం కూడా మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి రావడంతో మూడు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి మృత దేహాలను బంధువులకు అప్పగించారు.

## నరసరావుపేటలో 'నిజం గెలవాలి'



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నరసరావుపేట నియోజకవర్గంలో బుధవారం పర్యటించారు. టిడిపి కార్యకర్తలు , నాయకులు, మహిళలు సాదర స్వాగతం పలికారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌తో హఠాన్మరణం చెందిన కార్యకర్తల కుటుంబాలకు నారా భువనేశ్వరి అండగా నిలుస్తున్నారు. వారిని ఓదారుస్తూ.. ఆర్థిక సాయం అందిస్తున్నారు. నిజం గెలవాలి పేరుతో భువనేశ్వరి పలు నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. ములకలూరులో సైదా కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు. ఆ తర్వాత పాలపాడు, అన్నారం గ్రామాల్లో పర్యటించారు. కార్యక్రమంలో పలనాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవి ఆంజనేయులు, నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, నాయకులు నల్లపాటి రాము, కడియాల వెంకటేశ్వర్లు, కోడెల శివరాం పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ



**గురజాల, మేజర్ న్యూస్ :** కలివేల ఆదాం వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు బార్ అసోసియేషన్ గురజాల సీనియర్ న్యాయవాది ట్రెజరర్ కలివేల ప్రభుదాసు పట్టణంలోని అనీగ్రేస్ వృద్ధాశ్రమంలో పండ్లు, రొట్టెలను బుధవారం సాయంత్రం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు షేక్ జానీ భాష, కర్ర చిన్న కోటేశ్వరరావు, కర్ర గిరిబాబు, వృద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు చింతకాయల యేసయ్య పాల్గొన్నారు.

## ఓట్ ఫర్ ఓపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ



**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:** సిపిఎస్ రద్దుచేసి పాత పెంక్షన్ విధానం అమలు చేసే వారికే తమ మద్దత్తు ఉంటుందని స్థానిక మాచర్ల యుటిఎఫ్ నాయకులు అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర మరియు బాలికల పాఠశాలలలో ఓట్ ఫర్ ఓపిఎస్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మాచర్ల యుటిఎఫ్ అధ్యక్షులు కె ఎస్ రాజు, ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, జిల్లా కార్యదర్శులు ఎ నాసరెడ్డి, అయేషా సుల్తానా తదితర యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీలో చేరిన నాగవరం టీడీపీ కార్యకర్తలు



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** క్రోసూరు మండలం నాగవరం గ్రామానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్సీపీలో చేరారు. గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నాగవరం గ్రామానికి చెందిన ఓర్సు శ్రీను, పన్నీరు చెంచయ్య, ఓర్సు కొండ, బచ్చుల రవి, శారగొండి జగన్నాథం పార్టీలో చేరారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# దానధర్మాలలో ఆర్యవైశ్యులు ముందంజ

**- గుడివాడ చిన్న గురునాథం**



వినుకొండ, మేజర్‌న్యూస్

ఆర్యవైశ్యులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించాలని పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుడివాడ చిన్న గుర్నాధరావు అన్నారు. పట్టణంలోని వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు బుధవారం స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు నూతనంగా పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గుడివాడ చిన్న గురునాథరావును ఘనంగా సన్మానించారు. గుడివాడ చిన్న గుర్నాథరావు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమయం కేటాయించి తగిన సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు.దాన ..ధర్మాల్లో ఆర్యవైశ్యులకు సాటి ఎవరు లేరని,సమాజసేవలో కూడా ఎప్పుడూ ముందుంటారని, ఆర్యవైశ్యులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా వారి అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానన్నారు.తనకు జిల్లా అధ్యక్ష పదవి రావటానికి కారకులైన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పేరూరి శ్రీనివాసరావు గట్టుపల్లి శ్రీనివాసరావు బైసాని సుబ్బారావు దివ్వెల పుల్లారావు సన్నిశెట్టి సుబ్బారావు సదాశివరావు కూచి రామాంజనేయులు మానుకొండ రమణారెడ్డి పగడాల లక్ష్మీనారాయణ పులిపాటి వెంకటేశ్వర్లు భీమిశెట్టి శ్రీనివాసరావు ప్రముఖ ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## దళిత చైతన్య యాత్రలు ప్రారంభం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తనపల్లి రూరల్ మండలం, నందిగం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ సూచనల మేరకు బుధవారం అందరిని కలుపుకొని దళిత చైతన్య యాత్రను ప్రారంభించారు. యాత్ర లో భాగంగా జగన్మోహన్ రెడ్డి దళితులను మోసం చేస్తున్న విధానాన్ని, జగన్ ప్రభుత్వం రద్దు చేసిన 27 ఎస్సీ పథకాలను కరపత్రాల్లో పొందుపరిచి ఇంటింటికి కరపత్రాలు ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆళ్ల అమరేశ్వర రావు, సాంబయ్య, బలిజేపల్లి విజయ్ కుమార్, గద్దం రమేష్ , ఎస్సి సెల్ నాయకులు గుంటూరు ఆశీర్వాదం, బొజ్జా కాంతారావు, బందారు నాగరాజు, కందుల, చిలక చంటి బాబు, వెలిశాల వెంకట్రావు, బందారు ఏలీయా, బోలమాల ప్రభుదాసు, జంగాల శ్రీనివాస్, చేవూరు జయరాంలు పాల్గొని కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు ఆహ్వానం



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

మాచర్ల పట్టణంలోని శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ అప్లికేషన్స్ మరియు కామర్స్ లో ఇన్ కంటాక్స్ బోధించుటకు అతిథి అధ్యాపకులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ జె లక్ష్మికుమారి తెలియజేశారు. సరైన అర్హత కలిగిన వారు ఫిబ్రవరి 8 న తమ సర్టిఫికెట్స్ తో సహా కళాశాలలో ఇంటర్వ్యూ కి హాజరు కావాలని అన్నారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించవలసిందిగా ఆమె కోరారు.

# అభివృద్ధిని చూడండి.. అండగా నిలవండి

**ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

నాలుగున్నరేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి, అందిన సంక్షేమాన్ని చూసి ప్రజలు అండగా నిలవాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు మండలం అందుకూరులో రూ.85 లక్షల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.35 లక్షలతో అందుకూరులో నిర్మించిన సీసీ రోడ్లు, నాడు నేడు ద్వారా రూ.29 లక్షలతో ఎంపీయూపీ స్కూల్ లో నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్ వాడీ భవనం ఆధునీకరణతో పాటు రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాలను ప్రగతికి పట్టుకొమ్మలుగా మార్చేందుకు సీఎం వైఎస్ జగన్ వేల కోట్లు ఖర్చు పెడుతున్నారన్నారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్ల నిర్మాణంతో అన్ని సౌకర్యాలు గ్రామాల్లోకి తెచ్చారన్నారు. నాడు నేడు ద్వారా పాఠశాలలు బాగు చేసి రేపటి తరాల భవిష్యత్తుకు బంగారు బాట వేశారన్నారు. అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, విద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాలతో పాటు నాణ్యమైన విద్య అందిస్తున్నారన్నారు. గత పాలకులు ఇవన్నీ ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. మంచి చేయాలన్న సంకల్పం వల్లే ఇవన్నీ సాధ్యమయ్యాయన్నారు. అందుకూరు ఎస్సీ కాలనీకి రూ.65 లక్షలతో రోడ్లు, డ్రెయిన్లు నిర్మించామన్నారు. సీఎం శ్రీ వైఎస్ జగన్ గారు, తాను ప్రజలకు మంచి చేశామని భావిస్తే పెద్దమనసుతో ఆశీర్వదించి అండగా నిలవాలన్నారు.వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే.. భవిష్యత్తులో అందుకూరు అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు.

# గురజాల అసెంబ్లీ టికెట్ రేసులో సీనియర్ జర్నలిస్ట్ మల్లెంశెట్టి



పిడుగురాళ్ళ రూరల్, మేజర్‌న్యూస్

త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గ అసెంబ్లీ టిక్కెట్ రేసులో పిడుగురాళ్ళ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మల్లెంశెట్టి లక్ష్మణరావు ఉన్నారు.ఆయన విజయవాడ ఆంధ్రరత్న భవన్ లోని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు గురజాల నియోజక వర్గ అసెంబ్లీ అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 27 సంవత్సరాల నుంచి జర్నలిస్టుగా వివిధ హోదాల్లో అనేక పత్రికలు,ఛానళ్ళలో మల్లెంశెట్టి లక్ష్మణరావు సేవలందించారు. 1991వ సంవత్సరంలో పల్నాడు యూత్ క్లబ్ స్థాపించి,అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన లక్ష్మణరావుకు పల్నాడు ప్రాంతం ప్రజానీకంతో సత్సం బంధా లున్నాయి. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులుగా, 2014 నుంచి 2023 వరకు ఇండి యన్ జర్నలిస్ట్స్ యూనియన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా, స్టేట్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా జర్నలిస్టుల సంక్షేమం కోసం,సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలలో పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా సాధన సమితి పల్నాడు కమిటీ ఉపాధ్యక్షులుగా ప్రత్యేక హోదా సాధన కోసం అనేక పోరాటాలు చేశారు. జర్నలిస్ట్ కెరీర్ ప్రారంభించక ముందు తెలుగు విద్యార్థి మండల అధ్యక్షుడిగా విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.పిడుగురాళ్ళ నగర పంచాయతీగా ఏర్పడిన తొలి ఎన్నికల్లో 5 గురు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేశారు. 2014వ సంవత్సరం నుంచి సొంతంగా పత్రిక స్థాపించి సంపాద కులుగా కొనసాగుతున్నారు.మల్లెంశెట్టి లక్ష్మణరావుకు నియోజక వర్గంలోని నాలుగు మండలాల్లో అత్యధిక బంధు గణంతో పాటుగా,స్నేహితులు కూడా ఉన్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మల్లెంశెట్టి లక్ష్మణరావుకు గురజాల నియోజక వర్గ అసెంబ్లీ టిక్కెట్ రేసులో ఉండడంతో ఆయన ఆత్మీయులు, స్నేహితులు, అభిమానులు మద్దతు ప్రకటించారు.రేసులో ఉన్న ఆయనకు పార్టీ టిక్కెట్ కేటాయించే అవకాశం ఎక్కువగా ఉందని తెలుస్తోంది.పార్టీ నిర్ణయాన్ని ప్రకటించే వరకు టిక్కెట్ విషయంలో వేచి చూడాల్సిందే.

# దీన జన భాందవుడుగా "గంజి"

- దానకర్ణుడిగా వీరస్వామి "కీర్తి"
- పేదల సేవలో రెండు దశాబ్దాలు పూర్తి
- జాతీయ పురస్కారం అందుకున్న "గంజి"



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్

పేదరికం,అనారోగ్యం, నిరాశా, నిస్పృహలో ఉన్నవారికి ఓ ఓదార్పు, ఓ పలకరింపు, ఓ చిరునవ్వు కూడా ఎంతో సాంత్వన నిస్తాయి. ఆపదలో ఉన్న వారికి సాయం చేయాలంటే తమ దగ్గర సమయం లేదని, కొంత ఆస్తి వెనకేసాక, బాధ్యతలను తీర్చుకున్నాక అప్పుడు పక్కవాళ్ళ గురించి ఆలోచిస్తామని అనుకుంటారు. కానీ 20 ఏళ్ల క్రితం తన తల్లితండ్రులపై ప్రేమతో సమాజంపై బాధ్యతతో పేదలకు ఉపయో గపడాలన్న ఆలోచనతో ప్రతి ఏడాది లక్షలు ఖర్చు చేసి కొన్ని వేల మందికి సాయం చేస్తూ దీనజన భాం దవుడుగా, అడిగింది లేదనకుండా ఇచ్చే దాన కర్ణుడిగా పేరుగాంచిన వ్యక్తి "గంజి వీరాస్వామి". వీరాస్వామికి కష్టపడటమే కానీ కూడబెట్టడం తెలియదు. దానం చేయడమే కానీ దాచుకోవటం తెలియదు. తోటి వారి అవసరాల కోసం తన కష్టార్జితాన్ని వినియోగిస్తాడు. అడిగింది ఇస్తుంటాడు. అందరి అవసరాలు తీరుస్తాడు. ప్రతి ఇంటిలో సభ్యుడిగా ఉంటాడు. "ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న" అనే సూక్తిని ఆచరిస్తాడు. ఎదుటి వారి కష్టాన్ని చూసి చలించిపోయే వ్యక్తిత్వం....వరుల దుఃఖానికి మానవత్వంతో స్పందించే గుణం... కలిగిన మంచి మనిషి వీరాస్వామి. మదర్ థెరిస్సా,వావిలాల గోపాలకృష్ణయ్య లాంటి మహనుభావులను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో అంకితమయ్యారు. వివాహం చేసుకోకుండా జీవితమంతా సాటి మనిషికి సాయం చేయాలన్న తలంపుతో సాగుతున్నారు. చేసేది చిన్న హోటల్ వ్యాపారం. వచ్చేది అంతంత మాత్రమే. అయినా సరే తనకున్న సంపాదనతోనే అందరికీ అండగా నిలుస్తున్నారు. ఈ సేవలకు గుర్తింపుగా తెలంగాణ లోని యువ చైత్య వెల్ఫేర్ సొసైటీ వారు స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను హన్మకొండలో నిర్వహించి, తెలుగు వెలుగు కీర్తి లెజెండరీ పురస్కారం పేరుతో వీరస్వామిని ఘనంగా సన్మానించారు. గతంలోనూ వీరాస్వామి మంత్రి అంబటి రాంబాబు, జిల్లా కలెక్టర్ శివశంకర్‌ల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

### వీరస్వామి చేసిన సేవలు

పేదల కాలనీలో నీటికి ఇబ్బంది అని తెలుసుకుని 8 బోరింగులు వేయించారు. కార్తీక మాసం సమయంలో వృద్దులకి చీరలు, దుప్పట్లు, బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తారు. వికలాంగులకు ట్రై సైకిల్స్, విద్యార్థులకు సైకిళ్ళు అందించటం, వృద్దులను తీర్థ యాత్రలకి తీసుకువెళ్లటం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలిచి ఆర్థిక సాయం చేయటం. తన దగ్గరికి వచ్చే పేదవారికి సహాయం చేయటం వీరాస్వామి గొప్ప మనసుకు నిదర్శనం.

## ప్రజల ఆస్తులకు భద్రత, రక్షణ లేని... ఎపీ భూహక్కుల చట్టం ను తక్షణమే రద్దు చేయాలి



సత్తెనపల్లి ప్రతినిధి, మేనేజర్‌న్యూస్

ప్రజా వ్యతిరేక ఎపి భూహక్కుల చట్టం ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ... సత్తెనపల్లి తాలూకా కోర్టు ప్రాంగణం వద్ద న్యాయవాదులు రిలే నిరాహారదీక్ష ను బుధవారం కూడా నిర్వహించారు. దీక్షలో కూర్చున్న న్యాయవాదులకు పూలమాలలు వేసి, రిలే నిరాహారదీక్షను సీనియర్ న్యాయవాది పివిఎన్ఎస్ శాస్త్రి ప్రారంభించారు. దీక్షా శిబిరం వద్దకు సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వచ్చి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సత్తెనపల్లి బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## రాంపాటి కొండ పార్థివ దేహానికి నివాళులర్పించిన కుర్రి శివారెడ్డి



రెంటచింతల, మేజర్‌న్యూస్

మండల కేంద్రమైన రెంటచింతల లోని ఆంజనేయస్వామియాంలోని రాంపాటి కొండ అనారోగ్యం వల్ల మంగళవారం మృతి చెందారు . ఈరోజు రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కుర్రి శివారెడ్డి రాంపాటి కొండ పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం శివారెడ్డి మాట్లాడుతూ రెంటచింతల మండలం లో తెలుగుదేశం పార్టీ మంచి కార్యకర్తని కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు ఎటువంటి ఇబ్బంది వచ్చినా నేనున్నాను ముందుంటామన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చపరపు అబ్బిరెడ్డి , గొంటు సుమంత్ రెడ్డి . సీనియర్ నాయకులు దండ శివయ్య. గొంటు ఆది రెడ్డి. మూలి రాజారెడ్డి.మూలి రాయపరెడ్డి, నారాయణపురం శ్రీనివాస రావు. మర్రి రాజ్ కుమార్. బోయిన మల్లయ్య, తుమ్మ జోజి రెడ్డి,మారసు శ్రీను. షేక్ బుజ్జి. పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల వార్డు సందర్శన కార్యక్రమం



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

మాచర్ల పట్టణంలోని సీనియర్ బిజెపి మహిళా నేత అన్నమ్మ వార్డు లో మంగళవారం సాయంత్రం బిజెపి నాయకులు వార్డు సందర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నేత బొగ్గవరపు మస్తాన్ రావు, మాచర్ల నియోజకవర్గం బిజెపి కన్వీనర్ నాసరయ్య హాజరయ్యారు. ప్రధాని మోడీ 10 సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందుతున్న కేంద్ర పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. అలాగే మహిళలు తెలిపిన వివిధ సమస్యలను విన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి ఏచూరి సురేష్, ఎస్సీ మోర్చా జిల్లా నేత విజయ్ కుమార్ , జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ సీపీ అరాచకపాలనకు అన్ని విధాలా సహకరిస్తున్న బీజేపీ

### సీపీఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యుడు నరిశేటివేణుగోపాల్...

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్సార్ సిపి అరాచక పాలనకు అన్ని విధాలా బిజెపి సహకరిస్తున్నట్లు సిపిఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యుడు నరిశేటివేణుగోపాల్ ఆరోపించారు. ఎపిలో ఒక్క అసెంబ్లీ, పార్లమెంటు సీటు లేని బిజెపీకి ఆంధ్రాలోని అధికార పార్టీ ,ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ఊడిగం చేస్తున్నాయని విమర్శించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... బిజేపీ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తలోగ్గి ఎపి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్న రాజకీయ పార్టీలకు ఆంధ్రులు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. ఒకవైపు ఎపి లో వైయస్సార్ సిపి అరాచక పాలన వదిలించుకోవాలని ఆంధ్రులు కోరుకోంటుంటే... మరోవైపు బిజేపీ కనుసన్నల్లో పనిచేసే వెన్ను ఎముక లేని ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఎపి లో అధికారంలోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని కేంద్ర వద్ద తాకట్టు పెట్టే ఏ చర్యలను ఎపి ప్రజలు ఉపేక్షించరని ఆయన స్పష్టం చేశారు. "సిద్ధం అంటున్నారు" దేనికి సిద్ధం జగన్మోహన్ రెడ్డి...ఆంధ్రప్రదేశ్ ను నట్టేట ముంచడానికి బిజేపీ, వైయస్సార్ సిపి పార్టీలు ఐదేళ్ల క్రితమే ఐక్యంగా సిద్ధ పడి సర్వనాశనం చేసారు. నేటి సిద్ధం దేనికి?లాండ్, సాండ్, వైన్,



మైన్ నొక్కడానికా? దళిత, గిరిజన, బహుజన హక్కులు కాలరాయడానికా? దళిత, మైనార్టీల బ్రతుకులను మోదీ కాళ్ళ దగ్గర పెట్టడానికి సిద్దమా? 11 లక్షల కోట్లు అప్పుచేసి ప్యాలెస్ లు కట్టి ప్రజల చేత పన్నులు కట్టించి ఎపి వెన్నులు విరిచేందుకు సిద్ధమా? డిఎస్సీ, నిరుద్యోగులను నట్టేట ముంచడానికి సిద్ధమా? కరువు, తుఫాన్ ల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోకుండా ముంచేందుకు సిద్దమా...!? ప్రత్యే కహోదా, వెనుకపడ్డ ఉత్తరాంధ్ర, రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజీ, విభజన హామీలు, కడప స్టీల్ ప్లాంట్, పోలవరం, భోగాపురం ఎయిర్ పోర్ట్ కేంద్రం గాలికి వదిలేసినా బీజేపీ పల్లకి మోయడానికి సిద్దమా? 175 కి 175 సీట్లు ఇచ్చి దేనికి సిద్ధం కావాలి? మా సమాధికి మేమే రాళ్ళు పర్చుకోవడానికా? మీరు పరదాల చాటున వస్తుంటే ముందుస్తు గా నాలుగు రోజులు ముందు అరెస్టులు చెయ్యడానికా ? ఉన్న ఈ కాస్త స్వేచ్ఛను కూడా మేము కోల్పోడానికా? అంటూ ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. దేవుడ్ని, మతాన్ని రాజకీయాలకు వాడుకోవడం రాజ్యాంగ వ్యతిరేక చర్య... వికసిత భారత దేశం కాదు... ఇది **వివక్షత తో విల, విలలాడే దేశమే మోదీ లక్ష్యం.** ఏడాది కి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామంటారు....ఏ పరిశ్రమలు నిర్మాణం చేపట్టారో, నిరుద్యోగులకు ఉపాధి ఎలా కల్పిస్తారోచెప్పాలి. 14 మంది ప్రధాన మంత్రులు 55 లక్షల కోట్లు అప్పుచేసి బ్యాంకులు, ఎల్ఐసిలు, ఐఐటీ లు ,ట్రిబులు ఐఐటీ లు ఐఏఎంలు, ఐఐఎంఎస్ ,స్టీల్ ప్లాంట్ లు, ఇతర కంపెనీలు తెస్తే వందలక్షల కోట్లు అప్పుచేయడంతో పాటు మోదీ ప్రభుత్వ ఆస్తులను అన్నీ అమ్మేశాడు. అభివృద్ధి అంటే, ఆవు పేడ, గో మూత్రం, రాజ్యాంగం పై దాడి, ప్రజాస్వామ్యం హక్కుల పైన దాడి, రాజ్యాంగ విధ్వంసం , పర మత ద్వేషం ఇదే మోదీ సాధించిన ప్రగతి. ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధిని సర్వ నాశనం చేసిన బిజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, అరాచక పాలన కొనసాగిస్తున్న వైయస్సార్ సిపి జగన్ పాలన అంతం తోటే ఆంధ్ర ప్రదేశ్ సమగ్రాభివృద్ధి జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. త్వరలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ, ఎపిలో వైయస్సార్ సిపి పార్టీలను ఓడించడం ద్వారా నే ఆంధ్ర ప్రదేశ్ సమగ్రాభివృద్ధి సాధ్యమని నరిశేటి వేణుగోపాల్ పేర్కొన్నారు.

# గవర్నమెంట్ హాస్పిటల్‌లో 65 ఇంచెస్ టీవీల ప్రారంభం

సత్తెనపల్లి ప్రతినిధి, మేనేజర్‌న్యూస్

సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో 65 ఇంచెస్ టీవీలను హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ బుధవారం ప్రారంభించారు. స్థానిక హాస్పిటల్ నందు 5 టీవీలను వివిధ వార్డుల్లో అమర్చారు. ఓ పి స్టేషన్ దగ్గర, గర్భిణీ స్త్రీల వార్డులో, చిన్నపిల్లల వార్డులో, పబ్లిక్ ప్లేస్ లో ఐదు టీవీలను అమర్చారు. ఈ టీవీ లను హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ప్రారంభించారు.హాస్పటల్ సూపరెంటెంట్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీల వార్డులో, పిల్లల వార్డులో ఈ టీవీలు అమర్చడం ద్వారా గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ఏ సమయంలో తీసుకోవాలనేది, ఏ నెలలో ఎలా ఉండాలని సూచనలు ఈ టీవీల్లో వీక్షించవచ్చని, తద్వారా గర్భిణీ స్త్రీలకి మోటివేషన్ గా ఉంటుందని



తెలియజేశారు. కొత్త రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నో మంచి నిర్ణయాలు తీసుకొని వైద్య రంగానికి ఎనలేని సేవలు చేస్తుందని, మంత్రి అంబటి రాంబాబు ప్రత్యేక చొరవతో సత్తెనపల్లి ఏరియా హాస్పిటల్ దిన, దిన అభివృద్ధి చెందుతుందని, ఈ టీవీలు అమర్చడం ద్వారా గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక సలహాలు సూచనలు నూరా అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా ఇస్తారని, తద్వారా వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వీడియో రూపంలో ఉండటం వారికి ఎంతో ఎట్రాక్షన్ గా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ సుజాత, నర్సింగ్ సూపర్డెంట్ రాధ పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

నూజెండ్ల మేజర్ న్యూస్

మండలంలోని ములకలూరు పువ్వాడ గ్రామపంచాయతీలలో ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. వీరభద్రాచారి పరిశీలించారు.ఈ ఆరోగ్యశ్రీ కార్డులు వాలంటీర్లు



ఈకేవైసీ చేస్తేనే కార్డులు అంతర్జాలంలో యాక్టివేషన్ అవుతాయని తెలియజేసినారు. ఈ ఆరోగ్యశ్రీ కార్డులు 25 లక్షల వరకు వర్తిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి రవికుమార్, సిహెచ్ఓ లు మస్తాన్ వలి, పటాన్ మహబూబ్ సుభాని, ఏఎన్ఎంలు మహాలక్ష్మి,జయమ్మ ఆరోగ్యశాఖ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# అసమర్థ పాలనతో వ్యవస్థలన్నీ అస్తవ్యస్తం: అర్తిమల్ల రమేష్



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

వైకాపా అసమర్థ పాలనతో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారాయని, ఉపాధి లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యదర్శి అర్తిమల్ల రమేష్ విమర్శించారు. బుధవారం రాత్రి పరస గ్రామంలో మన ఇంటికి మన కొమ్మాలపాటి కార్యక్రమం నిర్వహించారు. మహాశక్తి తెదేపా మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. విద్యుత్ చార్జీల పెంపు నిత్యవసర సరుకుల ధరల పెరుగు దలతో సామాన్యులు ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఇసుక మద్యం విక్రయాల్లో వైకాపా నాయకులు కోట్లు దండుకుంటున్నారని విమర్శించారు.. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమ న్నారు. వారి వెంటనాయకులు బెల్లం కొండ రామ్ గోపాల్ రావు, వడ్లమూ డి అప్పారావు, మద్దినేని సత్యం, వెల్లల చెరువు సురేష్, నెల్లూరి మల్లికార్జునరావు, నంబూరు నాగే శ్వర రావు, అంద్ర కొండలు, సరిపూడి శ్రీనివాసరావు, నూతలపాటి మల్లి, సరిపుడి సుధాకర్, రాయపాటి శ్రీను, ఐ టీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు ఏటుకూరి సురేష్, చెన్నం శెట్టి శివాజీ, దిలీప్, షబ్బీర్, మీరావాలి, సరిపూడి శివకృష్ణ, కొండవీటి ప్రసాద్, కొండ్రు హరినాథ్, రాళ్లపల్లి సాంబశివరావు, పూర్ణ, మన్నెం నాగేశ్వరరావు , కోండ్రు ప్రవీణ్, రాళ్లపల్లి నవీన్, సాదినేని వెంకట కృష్ణ, పరస గ్రామ సర్పంచ్ సరిపూడి తిరుపతమ్మ, గంగినేని లీలావతి, కృష్ణకుమారి, ముంతాజ్, పుష్పలత పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో నూతన చేరికలు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మార్పులు చెందుతున్నాయని అందులో భాగంగానే మాచర్ల పట్టణంలో పుట్ట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు, వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించినట్లు రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2014 తర్వాత టిడిపి, వైసిపి పరిపాలన చూసిన ప్రజలు వారి పాలనపై విసుగుచెంది కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు.మాచర్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు జీవి సత్యనారాయణ, షేక్ బాబు, కొమ్ము కోటేశ్వరరావు, వంగపాటి నాగరాజు, షేక్ సుభాని, నాసర్వలి, దిబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఏ ఎం ఫార్మసీ కళాశాలలో వర్క్ షాప్



నరసరావుపేట, మేజర్‌న్యూస్

స్థానిక కేసనపల్లి గల ఎం ఏ ఎం ఫార్మసీ కళాశాలలో ద విన్నర్ ఇంజనీరింగ్ వర్క్ షాప్ ఫోకస్డ్ ఆన్ "సంకల్పం లైఫ్ సక్సెస్ ప్రిన్సిపుల్స్" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ఎన్ఆర్ఐ వెంకట్ పాల్గొని విద్యార్థులకు లైఫ్ గోల్స్, సక్సెస్ మరియు మోటివేషన్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రసాదరావు ,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు నివారణకు విస్తృత ప్రచారం చేయాలి

**- పల్నాడు జిల్లా ఎస్పి రవి శంకర్ రెడ్డి**




నరసరావుపేట, మేజర్‌న్యూస్

యన్. జి. ఓ లు రోడ్డు భద్రత పై స్వచ్ఛంథముగా ప్రచారం చేయాలని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి అన్నారు. బుధవారం రోడ్డు భద్రతా మాసోత్సవము సందర్బంగా పల్నాడు జిల్లా రహదారి భద్రతా కమిటీ సభ్యులు దుర్గా పద్మజ వారు తయారు చేసిన రోడ్డు భద్రతా ప్రచార రథం వాహనాన్ని పల్నాడు జిల్లా ఎస్పి రవిశంకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారణకు యన్. జి.ఓ లు విస్తృత ప్రచారం చేయాలి అని మన పల్నాడు జిల్లా రహదారి భద్రతా కమిటీ సభ్యులు స్వచ్ఛందముగా ఆడియో తో కూడిన ప్రచార రథం తయారు చేసి నా చేతులు మీదుగా ప్రారంభించటం చాలా సంతోషం అని పేర్కొన్నారు.యన్. జి. ఓ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ మాట్లాడుతూ నర్సరావుపేట పట్టణం లో అన్ని ప్రాంతాల్లో ఉన్న ఆటో డ్రైవర్లు,ట్రాన్స్పోర్ట్ వాహనాల డ్రైవర్స్ కి రోడ్డు భద్రత పై అవగాహన కలిపించుతాము అని, రోడ్డు ప్రమాదాలు నివారణకు, ప్రజల్లో, వాహన వినియోగదారులకు అవగాహన కోసమే ఆడియో తో కూడిన వాహనం ఏర్పాటు చేశాము అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో సభ్యులు బంగారయ్య, కోటేశ్వరరావు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో పాస్టర్ల ఐక్యత కొరకు కృషి చేస్తా: వేల్పుల దానియేలు



వెల్దుర్తి, మేజర్‌న్యూస్

క్రైస్తవ్యం మత ప్రచారం కాదని ప్రపంచ మానవాళి కొరకు ఏసు క్రీస్తు ప్రభువు తన ప్రాణం పెట్టాడని, ఆయన మరణ, సమాధి పునరుద్ధానములను ప్రకటించటమే క్రైస్తవుని గురి అని మాచర్ల నియోజకవర్గ ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు వేల్పుల దానియేలు అన్నారు. మంగళవారం నియోజకవర్గస్థాయిలో వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో ఏర్పాటుచేసిన, ఐక్యవేదిక కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ( సిజెఏసి ) జాతీయ అధ్యక్షులు రెవరెండ్ జాషువా డానియల్ చేగూడి, పల్నాడు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్: బాసిపోగు సాగర్ బాబు, పల్నాడు జిల్లా వైస్ ప్రెసిడెంట్: వేల్పుల సంసోను ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్టియానిటీ అనేది ఒక మతం కాదని కొంతమంది స్వార్థపూరితమైనటు వంటి ఆలోచనలతో క్రైస్తవ్యాన్ని అనగ ద్రొక్కాలని, క్రైస్తవ మందిరాల పైన, క్రైస్తవుల పైన, పాస్టర్ల పైన దాడులకు పాల్పడుతున్నారని, అలాంటివారి పైన ప్రభుత్వము చర్యలు తీసుకొనులాగున జాతీయస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని. దానిలో భాగంగానే మంగళవారం వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో, జాతీయ, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయుట కొరకు పాస్టర్లు ఐక్యవేదికను ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు బ్రదర్ సువర్ణ రాజు, బ్రదర్ యోబు, బ్రదర్ రాధాకృష్ణమూర్తి, మాచర్ల, కారంపూడి, రెంటచింతల ఫెలోషిప్ ప్రెసిడెంట్లు కుక్కమూడి దయానంద్, సుదర్శన్, ఆంటోని, వెల్దుర్తి పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులు యు మార్క్, రాయనూతుల చంద్రయ్య, మాచర్ల పట్టణ గౌరవ అధ్యక్షులు బత్తుల టైటాస్, నర్ర యోగి గ్రాములు, ఎన్ సి హెచ్ బాలరాజు, కొమ్ము ప్రభాకర్, పాస్టర్లు వేల్పుల వెంకయ్య, వేల్పుల బిక్షం స్థానిక, వివిధ మండలాల పాస్టర్లు పాల్గొన్నారు.

# వేమగిరిలో కనీస సౌకర్యాలు కల్పించండి



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్

మండలంలోని గుత్తికొండ గ్రామ శివారు వేమగిరి గ్రామంలో బుధవారం పాస్టర్ కొత్తపల్లి రమేష్ బాబు అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. గ్రామ సభలో అటవీ మరియు గుత్తికొండ పంచాయితీ అధికారులు పాల్గొన్నారు.గ్రామానికి ఎయిర్టెల్ టవర్ మంజూరైన విషయాన్ని అధికారులు తెలియపరచగా గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.తదుపరి గ్రామ పెద్దలైన గోంగూర సైదా మాట్లాడుతూ 40 సంవత్సరాల నుంచి ఇక్కడే అడవిలో జీవనం చేస్తున్నాము. పింఛన్,రేషన్ బియ్యం కొరకు సిగ్నల్స్ లేని కారణంగా గుత్తికొండ వెళ్లవలసి వస్తుందని, ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని తెలియజేశారు.మర్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికైన ప్రభుత్వ అధికారులు స్పందించి రహదారి మరియు కరెంటు ఇళ్ల పట్టాలు ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను కోరారు.గ్రామస్తులు మాట్లాడుతూ అప్పుడప్పుడు ఇలా ప్రభుత్వ అధికారులు మా గ్రామానికి వచ్చి మా సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని కోరారు.సమావేశానికి డివై ఆర్ఓపి.నీలిమదేవి,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సరికొండ గోవిందరాజు,మరియు వారి సిబ్బంది మరియు పంచాయతీ సెక్రటరీ రవీంద్రరెడ్డి వీఆర్వో జీవ్లా నాయక్ పాల్గొన్నారు.అనంతరం గ్రామస్తులు ఇన్నాళ్ళకు ఎయిర్టెల్ సెల్ టవర్ చేసినందుకు ప్రభుత్వా అధికారులకు కృతజ్ఞతలు తెలియపారు.

## మాచర్ల ఎమ్మార్వో గా మంజునాథ రెడ్డి

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:

మాచర్ల ఎమ్మార్వో గా మంజునాథ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో ప్రకాశం జిల్లాలో పనిచేసి బదిలీపై మాచర్ల వచ్చారు.



నూతన బాధ్యతలు చేపట్టిన మంజునాథ రెడ్డికి కార్యాలయ సిబ్బంది పలువురు శు భాకాంక్షలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి




మాచర్ల, మేజర్‌న్యూస్

విద్యార్థినీ,విద్యార్థులు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని మాచర్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి శేషరెడ్డి అన్నారు. బుధవారం వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో స్థానిక న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్డు ప్రమాదాలు-నివారణ అంశంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి శేషరెడ్డి మాట్లాడుతూ 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వాహనాలు నడిపేసమయంలో భద్రతలు సూచికలు పాటించడంతోపాటు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ప్రయాణం చేసినప్పుడు హెల్మెట్ ధరించాల్సి ఉందని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సేవాతత్వం అలవర్చుకోవాలని కోరారు. విద్యార్థులు బాగా చదువుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, చదువుకున్న కాలేజీకి పేరు తేవాలని కోరారు. న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్య నభ్యసించిన విద్యార్థిని విద్యార్థులు నేడు పలు రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జగదీశ్వర్ రెడ్డి, వాసవి క్లబ్ ప్రతినిధులు తిరి వీధివెంకట నాగేశ్వరరావు, చందోలునాగేశ్వరరావు, పోలిశెట్టి పిచ్చయ్య,పందిరి నరసింహారావు, చుండూరు సత్యనారాయణ, బచ్చు రాజ్ కుమార్, ఆర్యవైశ్య మహిళా మండలి నేతలు మేడా వెంకటలక్ష్మి,పరిటాల ధనలక్ష్మి, కొత్తమాసు గిరిజ తదితరులు పాల్గొన్నారు.అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి శేషరెడ్డిని దుశ్శాలతో ఘనంగా సత్కరించి మేమెంటు బహుకరించారు.

## ఆత్మీయ సమావేశంలో రాజకీయ కోణం లేదన్న జంగా



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్
పట్టణంలోనీ ఎమ్మెల్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ తన 30 ఏళ్ల ప్రస్థానం లో నాతోపాటు రాజకీయ ప్రయాణం చేసిన నా కుటుంబ సభ్యులైన సోదర, సోదరీమణులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, నేను నిర్వహించబోయే ఆత్మీయ సమావేశానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి కోరారు. నా రాజకీయ ప్రస్థానంలో నియోజకవర్గంలోని ప్రజలందరికీ నేను ఎంతో రుణపడి ఉన్నానని, అధికారం ఉన్నా,లేకపోయినా, కష్టాల్లో నష్టాల్లో నా వెంట ఉండి నన్ను ఆదరించి నన్ను ముందుకు నడిపించినటువంటి నా మిత్రులందరూ ఈ సమావేశానికి రాగలరని పత్రిక ముఖంగా ఆహ్వాని స్తున్నట్లు సమావేశంలో తెలిపారు. ఈ సమావేశానికి రాజకీయరంగు పులయవద్దని,ఈ సమావేశం ఎలాంటి రాజకీయ కోణాలు ఉండవని కేవలం ఆత్మీయ సమావేశం మాత్రమేనని,కొందరు కావాలని చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో నా శ్రేయోభిలాషులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు..

## రాజరాజేశ్వరి అమ్మవారి పూజలో పాల్గొన్న యరపతినేని నిఖిల్



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్
2024 లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని,చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని,నియోజకవర్గంలో యరపతినేని శ్రీని వాసరావు అఖండ మెజారిటీతో గెలుపొందాలని,పట్టణంలోని స్టేట్ బ్యాంకు మెయిన్ బ్రాంచ్ క్రింద (అండర్ గ్రౌండ్ లో) సిద్ధి రాంబాబు సిద్ధాంతి ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న రాజరా జేశ్వరి అమ్మవారి పూజా కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు యువ నాయకులు యరపతినేని నిఖిల్ రాజరాజేశ్వరి అమ్మవారి పూజా కార్య క్రమాల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్ పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరి కి ఘన స్వాగతం పలికిన యువ నేత డాక్టర్ కోడెల శివరాం



సత్తెనపల్లి మేజర్ న్యూస్
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక మానసిక ఆందోళనకు గురై మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు ములకలూరు గ్రామానికి వచ్చిన శ్రీమతి నారా భువనేశ్వరి కి ఘన స్వాగతం పలికిన యువ నేత డాక్టర్ కోడెల శివరాం , భారీ స్థాయిలో పాల్గొన్న కోడెల అభిమానులు.

## తహశీల్దారుగా బి. జయవర్ధన్

కారంపూడి, మేజర్‌న్యూస్
కారంపూడి తాసిల్దారుగా బి జయ వర్ధన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ తాసిల్దారుగా పనిచేసిన శ్రీనివాస యాదవ్ తిరుపతి బదిలీ అయ్యారు ప్రకాశం జిల్లా కనిగిరి తాసిల్దారిగా పనిచేస్తున్న జయవర్ధన్ బదిలీపై ఇక్కడికి వచ్చారు ఈ సందర్భంగా వీఆర్వోలు సచివాలయం సర్వేలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ బాధితులు నిర్వహించాలని ఆయన అన్నారు. కారంపూడి తాసిల్దార్ మండల ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు.

# డాక్టర్ అరవింద బాబుకు రాజకీయమే తెలీదు

### ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



నరసరావుపేట, మేజర్‌న్యూస్
టిడిపి ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబుకు రాజకీయం తెలియదని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రొంపిచర్ల మండలం తురుమెళ్ళ గ్రామంలో జరిగిన సంఘటన పార్టీలకు కులాలకు సంబంధం లేదని తురుమెళ్ళ గ్రామంలో ఒక కుటుంబానికి సంబంధించిన గొడవలు తప్ప పార్టీలకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు..అరవింద్ బాబు అవ న్నీ తెలుసుకోకుండా నోటికి వచ్చినట్లుగా మాట్లా డటం కరెక్ట్ పద్ధతి కాదని అన్నారు తురుమెళ్ళ గ్రామంలో శ్రీనివాసరావు రామారావు అనే వాళ్లు ఒకే కుటుంబానికి చెందిన వారిని వారిద్దరూ బాబా య్ కుమారుడని తెలిపారు. జనవరి నెలలో ఇరు కుటుంబాల మధ్య గొడవ జరిగాయని రొంపిచర్ల పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నెంబర్ 1/2024 అని తెలిపారు. ఇవి అన్ని తెలుసుకోకుండా పార్టీలకి చుట్టడం ఎమ్మెల్యే పై నిందలు వేయటం ఎస్పి పై నిందలు వేయటం సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. గ్రామాలలో అరవింద బాబు రెచ్చగొడుతున్నాడని ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీని వాస్ రెడ్డి పై నిందలు వేయడమే తప్ప అతనికి రాజకీయ భవిష్యత్తు లేదని అన్నారు. అధికారంలో ఉండి కూడా ప్రజల సంక్షేమం కొరకు పాటుపడే నాయకులను మేము అని అన్నారు..అరవింద్ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడటం గుట్కా, మట్కా, గంజాయి అంటూ ప్రతిసారి మాట్లాడటం అతనికి సరిపోతుందని, నీకు దమ్ము...ధైర్యం...ఉంటే రాజకీయంగా పోటీపాడు అంతేగాని అమాయక ప్రజలను ఇబ్బందులు పెట్టొద్దని అన్నారు..మీ పక్కన ఉన్న మహిళా నాయకురాలు జాహ్నవి గంజాయి కేసులో అరెస్టు చేయలేదా ఆమెను గంజాయి అమ్మ లేదా ఆమెను పోలీసులు గంజాయి కేసులో అరెస్టు చేయలేదా ఇవి కాక 25 మంది దగ్గర లక్షల రూపాయలు డబ్బులు తీసుకుని ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసింది నీ పక్కన పార్టీ కండువా వేసుకున్న నాయకురాలు కాదా అంటే జాహ్నవి నీవు కలిసి గంజా వ్యాపారం చేస్తున్నారా నువ్వే ఆ పని చేపిస్తున్నావ్ అన్నమాట. ప్రజలందరూ చూస్తున్నారు జాగ్రత్తగా మాట్లాడు తురిమెళ్ళల్లో జరిగింది వాస్తవాలు తెలుసుకో రెండు కుటుంబాల మధ్య గొడవను పార్టీలకు చుట్టొద్దు రాజకీయంగా ఎదగాలనుకుంటే న్యాయంగా నీతి వంతమైన రాజకీయం చెయ్ అబద్ధాలు నీచమైన రాజకీయాలు చేయొద్దని హెచ్చరించారు.

## తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎన్నికలకు సంసిద్ధం కావాలి:డాక్టర్ కొమ్మాలపాటి



పెదకూరపాడు , మేజర్‌న్యూస్
పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పెదకూరపాడు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎన్నికలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ కార్యాలయంలో నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవినీతివంతమైన వైసీపీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను ప్రజలకు తెలియజేస్తూ, ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. నియోజకవర్గంలోనే అన్ని గ్రామాల్లోని బూత్ కమిటీ కన్వీనర్లు గ్రామ కమిటీ అధ్యక్షులు నాయకులు అందరూ కలిసికట్టుగా ఎప్పటికప్పుడు ఓటర్ లిస్ట్ పై వెరిఫికేషన్ చేసుకుం టూ వైసీపీ వాళ్ళ దొంగ ఓట్లును తొలగించుటకు ఫారం 7ను ఈఆర్ఓకి ఇవ్వాలని, అదేవిధంగా నూతన ఓట్లు ఫారం 6 అప్లికేషన్ల ఇవ్వాలని నాయకులను ఆదేశించారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఎవరైతే పార్టీ కొరకు పని చేస్తారో రేపు రాబోవు రోజుల్లో వాళ్లే నాయకత్వం వహిస్తారని తెలియజేసినారు. ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికులుగా పనిచేయాలని ఆయన వారికి దిశా నిర్దేశం చేశారు.

## చర్చి ప్రారంభోత్సవానికి యువనేత డాక్టర్ కోడెల శివరాంకు ఆహ్వానం



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్
తమ అభిమాన నాయకుడు, నవ్యాం ధ్రప్రదేశ్ తొలి శాసనస భాపతి, స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆశీస్సుల తో సత్తెన పల్లి నియోజకవర్గం ముప్పాళ్ళ మం డలం నార్నేపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన చర్చ్ ప్రారంభో త్సవ కార్యక్రమానికి సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించుకున్నారు గ్రామ ప్రజలు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ తరఫున చర్చ్ అభివృద్ధి కొరకు యువనేత డాక్టర్ కోడెల శివరాం ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిల్లర్లు దాన్యం వివరాలు తెలియజేయాలి

నరసరావుపేట, మేజర్‌న్యూస్
కార్యాలయంలో జేసీ అధ్యక్షతన బియ్యం వ్యాపారులు, రిటైలర్లు, చిల్లర వ్యాపారులు, పెద్ద రిటైలర్లు, ప్రాసెసర్లు, మిల్లర్లు తో బుధవారం సమావేశము జరిగింది . ఈ సమావేశము నందు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం, బియ్యం వ్యాపారులు, రిటైలర్లు, చిల్లర వ్యాపారులు, పెద్ద రిటైలర్లు, ప్రాసెసర్లు, మిట్టదు తమ వద్ద ఉన్న బియ్యం లేదా ధాన్యం నిల్వల వివరాలను తెలియజేయాలని అన్నారు. నూకలు, బాస్మతి కాని తెల్ల బియ్యం, సారా బాయిల్ రైస్, బాస్మతి బియ్యం నిల్వల వివరాలను ప్రతి శుక్రవారం వారి వద్ద ఉన్న స్టాక్ ను సంబంధిత పోర్టల్లో నమోదు చేయాలని ఆదేశాలను జారీచేసారు. ఉల్లంఘించిన ఎడల తగిన చర్యలు తీసుకోనబడునని తెలియచేసినారు. ఈ సమావేశములో జిల్లా పౌర సరఫరాల అధికారి పద్మశ్రీ , పల్నాడు , పల్నాడు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఉరా బాస్కరరావు మిల్లర్లు, హోల్ సిలర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్టి గురుకుల బాలికల పాఠశాలలో 10 వ తరగతి వీడ్కోలు సభ










వినుకొండ, మేజర్‌న్యూస్
ప్రైవేటు పాఠశాలలకు దీటుగా గురుకుల పాఠశాలలో విద్యనందిస్తున్నాయని వినుకొండ ఎంఈఓ జఫ్రుల్లా ఖాన్ అన్నారు పట్టణంలోని ఎన్ఎస్పీ కాలనీలో గల ఎస్టి గురుకుల బాలికల వసతి గృహం నందు జరిగిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం సరస్వతి అధ్యక్షత వహించగా ఎంఈఓ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాలలో గణితము నందు వందకు వంద మార్కులు సాధించిన ఘనత ఈ పాఠశాలకే దక్కుతుందని, ఇక్కడ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న తీరు ఉపాధ్యాయుల కృషికి నిదర్శనంగా చెప్పవచ్చు అన్నారు. ఇష్టంతో చదివి పాఠశాలకు విద్యార్థుల తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, రానున్న కాలంలో పరిస్థితులను అధిగమించి ఉన్నత చదువులు చదువుకునే శక్తిని సంపాదించుకోవాలని తెలిపారు. పాఠశాలలో మంచి వాతావరణం కల్పిస్తున్న పాఠశాల అధ్యాపకులకు అభినందనలు తెలిపిన ఆయన ప్రైవేట్ పాఠశాలల సైతం ఆంగ్లంలో మాట్లాడే అవకాశం ఉండదని, ఇక్కడ చిన్నారులు ఇంగ్లీషులో మాట్లాడుతుంటే ముచ్చటేస్తుందన్నారు. పరీక్షలు సమీపిస్తున్న వేళ కష్టపడి చదివి ఉన్న అవకాశాలను వినియోగించుకొని సమయాన్ని ఆదా చేసుకోవాలని సూచించిన ఆయన పాఠశాల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రిన్సిపాల్ కు, అధ్యాపక బృందానికి , వార్డెన్ కు సూచించారు. మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు సూపర్లను ఆకట్టుకోగా యాంకరింగ్ చేసిన చిన్నారుల ప్రతిభను అభినందించారు. కార్యక్రమంలో కారంపూడి వినుకొండ ఎస్టి బాలురుల హెచ్ఎంలు పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థినులు వారి తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.